ఆగస్టు 23, 2005

## "విదేశీ ద్రవ్యంలోనే చెల్లింపులు జరపాలని బలవంత పెట్టరాదు"

హోటల్స్ వంటి సేవలను అందించే సంస్థలు కొన్ని విదేశీ పర్యాటకులకు డాలర్లలో టారిఫ్‌లను పేర్కొనడాన్ని, అమెరికన్ డాలర్లలో చెల్లింపులు జరపాలని నిర్బంధిస్తున్న సంఘటనలు బ్యాంకు దృష్టికి వచ్చాయి. ఈ రకమైన ధోరణి ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ (విదేశీ ద్రవ్య మారక నిర్వహణా) చట్టం, 1999 లక్ష్యానికి విరుద్ధంగా ఉండటమే కాకుండా, స్వదేశీయ కరెన్సీకి గల చట్ట బద్ధతను కించపరచినట్లవుతుంది. గతంలో భారత ప్రభుత్వం విదేశీ ద్రవ్య మారక క్రమబద్ధీకరణ చట్టం (ఫారిన్ ఎక్స్ఛేంజ్ రెగ్యులేషన్ చట్టం) 'ఫెరా' 1973 ని అనుసరించి, దేశాన్ని సందర్శించే విదేశ పర్యాటకులు విదేశ ద్రవ్యంలో చెల్లింపు జరపాలని ఆగస్టు 20, 1981న ఒక ప్రకటన జారీ చేసింది. అయితే సదరు 'ఫెరా' ఇప్పటికే రద్దయి జూన్ 1, 2000 సంవత్సరం నుంచి దాని స్థానంలో ప్రవేశపెట్టబడింది.

రిజర్వు బ్యాంకు ఫెమా, 2000 క్రింద జారీ చేసిన మే 3, 2000 తేదీ నాటి అధికారిక ప్రకటన నవంబరు 16, ప్రకారం రెసిడెంట్ పౌరులు స్వదేశాన్ని సందర్శించే విదేశ పర్యాటకులకు అందించే సేవల నిమిత్తం విదేశ ద్రవ్యంలో చెల్లింపులు పొందవచ్చును. ఇది కేవలం చెల్లింపుల లావాదేవీలను మరింత సులభతరం చేయడం లక్ష్యంతో, విదేశీయులకు భారతీయ కరెన్సీలో గాని, విదేశీ కరెన్సీలో గాని చెల్లింపులు చేసే సౌకర్యం కలిగించడం జరిగింది. అంతేకాని,

విదేశ ద్రవ్యంలోనే చెల్లింపు కోరే హక్కును స్థానిక (రెసిడెంట్) పౌరులకు ఇవ్వడం లేదు.

ప్రస్తుతం, విదేశీ పౌరులు, విదేశీ ద్రవ్యంలోనే చెల్లింపులు జరపాలన్న నిబంధనలు ఏమీ లేవు. కనుక, చెల్లింపులు విదేశీ ద్రవ్యంలో జరపాలని నిర్బంధించడం విదేశీ ద్రవ్య మారక నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని గమనించాలి.

**అజిత్ ప్రసాద్**
మేనేజర్

పత్రికా ప్రకటన : 2005 - 2006/238